بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 20

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**14 మే 2020, 20 రమజాన్ 1441, హి.ఖ, 14 హిజ్రత్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగాయున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لٰکِنِ الَّذِیۡنَ اتَّقَوۡا رَبَّھُمۡ لَھُمۡ جَنّٰتٌ
تَجۡرِیۡ مِنۡ تَحۡتِھَا الۡاَنۡھٰرُ خٰلِدِیۡنَ فِیۡھَا
نُزُلًا مِّنۡ عِنۡدِ اللّٰہِ ؕ وَمَا عِنۡدَ اللّٰہِ
خَیۡرٌ لِّلۡاَبۡرَارِ ○ (آل عمران:199)

“ తమ ప్రభువుకు భయపడు వారికి పంటకాలువలు పారు స్వర్గములు నివాసములగును. వారు అందులో సదా నుందురు. ఇది వారికి అల్లాహ్ ఆతిథ్యము. అల్లాహ్ వద్ద నున్నది ధర్మాత్ములకు మరింత మంచిది. ” (ఆలే ఇమ్రాన్: 199).

**ఈ ప్రాపంచిక మరియు తాత్కాలిక విజయాలను చూసి నిజమైన ఆనందాల నుండి దూరమయ్యే విధముగా ఆనందించకుము. ఆ విజయాలను దేవున్ని గుర్తించుటకు ఒక ఆధారముగా మలుచుకొనుము. మీ ధైర్య సహసాలను చూసుకొని మురిచిపోకండి.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

జనవరి 15, 1898 తేదినా ఖ్వాజా కమాలొద్దీన్ గారు బి.ఏ ద్వారా ఎల్. ఎల్.బి ఉత్తీర్ణులైనట్లుగా సమాచారం అందినది. ఫజర్ నమాజ్ తరువాత హజ్రత్ అఖ్దస్ ఇమామే హమ్మామ్ అలైహిస్సలాం కూర్చొని ఈ క్రింది విధముగా ఒక సంక్షిప్త ఉపన్యాసం చేశారు:

### ప్రాపంచిక సఫలీకృతాలు, సంతోషాలు శాశ్వతమైనవి కావు:

మానవుడికి విజయం చేకూరిన ప్రతిసారి ఒక సంతోషం కల్గుతుంది. పవిత్ర ఖుర్ఆన్ ద్వారా మూడు రకాల సంతోషాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. అవి: ఆటపాటలు, వినోధాలు, ఆడంభరములు. సాధారణ విషయాలలో లభించే ఆనందము ఆటపాటల పరిదిలోకి వస్తుంది. వివాహ్ సంబంధమైన ఆనందాలు వినోధాల పరిదిలోకి వస్తుంది. ఆర్థిక పరమైన ఆనందము ఆడంభర పరదిలోకి వస్తుంది. ఇవే మూడు రకాల సంతోషాలు. వీటిని మించిన సంతోషాలు లేవు. కాని ఇక్కడ గుర్తుంచుకో వలసిన విషయమేమనగా, ఈ సఫలీకృతాలు, సంతోషాలు శాశ్వతము కావు. పైగా వీటిపైనే మనస్సును కేంద్రీకరించినచో అది పెద్ద తప్పిదమగును. ఎందుకనగా తరువాత రోజులలో ఆ సంతోషకరమైన కాలమే బాధకరమైన కాలముగా పరివర్తనం చెందునట్టి ఒక సమయం చివరికి వస్తుంది.

ప్రాపంచిక విజయాలు ఆపద రహితమైనవి కావు. పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా గలదు. **ఖలఖల్ మౌత వల్ హయాత లి యబ్లువకుం** (ముల్క్: 3) అనగా మరణాన్ని మరియు జీవితాన్ని సృష్టించాము. తద్వారా మిమ్ములను పరీక్షించదలిచాము. విజయం, అపజయము అనునవి కూడ జీవన మరణాలను పోలియుండును. విజయం ఒక విధమైన జీవితం, ఎవరికైన తాను విజయం సాధించిన విషయం తెలిసినచో వారికి ప్రాణం పోసినట్లు అవుతుంది. ఒక విధముగా వారికి ఒక నూతన జీవితం లభించినది. ఒకవేళ అపజయ వార్త అందినచో జీవశ్చవంలా మారిపోతుంటాడు. కొన్ని సందర్భాలలో బలహీన మనస్సు గలవారు తట్టుకోలేక మృతి చెందుతుంటారు.

మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, సాధారణమైన జీవన్మరణాలు సులువైనవి. కాని నరకయాతనపు జీవితం మరియు మరణంలు చాలా కఠినమైన అంశాలు. శ్రమజీవుడు అపజయం తరువాత కూడ విజయాన్ని సాధించి ఇంకా ప్రావీణ్యుడవుతాడు. పైగా అతనికి దేవునిపై విశ్వాసం మిక్కిలి పెరుగుతుంది. తన సృష్టి కర్త గొప్పతనంను గూర్చి ఆలోచించినప్పుడు అతనికి ఒక ఆనందం లభిస్తుంది. అలా ప్రాపంచిక విజయం దేవున్ని గుర్తించుటకు ఒక కారణంగా నిలుస్తుంది. అలాంటి మానవుల కొరకు ఈ ప్రాపంచిక విజయాలు అసలైన విజయాలకు (వీటినే ఇస్లామీయ సిద్ధాంతాల మేరకు ఫలహ్ అని అంటారు) ఒక అధారముగా నిలుస్తాయి. నేను మరల మీకు సత్యాన్నే తెల్పుచున్నాను. నిజమైన సంతోషం, నిజమైన ఆనందం ఈ ప్రాపంచిక మరియు ప్రాపంచిక పరికరాలలో ఏ మాత్రం లభించదు. వాస్తవమేమనగా, ప్రాపంచములో ఉన్నటువంటి అన్ని విధానాలను చూసినప్పటికి మానవునికి స్వచ్ఛమైన మరియు శాశ్వితమైన ఆనందం లభించదు. సాధారణముగా మీరు చూస్తూనే ఉంటారు. ధనవంతులు అధికముగా సరిసంపదలను సమకూర్చుకున్నవారు ఎల్లప్పుడు నవ్వుతూనే ఉంటారు. కాని వారి పరిస్థితి మాత్రం జర్బ్ వలే అనగా గజ్జి రోగము ఉన్నవారి వలే ఉంటుంది. వారు గోకున్నంత వరకు వారికి తృప్తి కల్గుతుంది. కాని అలా గోక్కోవడం వలన జరిగే చివరి పరిణామం మాత్రం, కేవలం రక్తం కారడం మాత్రమే. కావున ఈ ప్రాపంచిక మరియు తాత్కాలిక విజయాలను చూసి నిజమైన ఆనందాల నుండి దూరమయ్యే విధముగా ఆనందించకుము. ఆ విజయాలను దేవున్ని గుర్తించుటకు ఒక ఆధారముగా మలుచుకొనుము. మీ ధైర్య సహసాలను చూసుకొని మురిచిపోకండి. అంతేగాకుండా విజయమనేది మీ శ్రమ, అర్హత వలన లభించినదని భావించకండి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 134)

### ఖాదియాన్ దారుల్ అమాన్‌లో ఉపశాఖల వార్షిక సమావేశాల నిర్వాహణ:

**సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కరుణతో భారతదేశపు ఉపశాఖల (అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమాఅల్లాహ్) వార్షిక ఇజ్తిమాల కొరకు 16,17,18 అక్టోబర్, 2020 తేది (శుక్రవారం, శనివారం, ఆదివారం)లను అనుమతించ్చారు.**

**కావున ఉపశాఖలకు చెందిన సభ్యులు మరియు సభ్యురాల్లందరు ఖాదియాన్ దారుల్ అమాన్‌లోని ఆధ్యాత్మిక వాతవరణంలో నిర్వహించే ఈ వార్షిక సమావేశంలో పాల్గొనుటకు నేటి నుండే దుఆలు చేస్తూ సంకల్పంతో సన్నహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

**ఉపవాస వ్రతం:-**

రోజా ఔన్నత్యాన్ని తెలియజేయుచూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

"మనిషి చేసే ప్రతి సత్కార్యానికి పది నుండి ఏడు వందల రెట్లు పుణ్యఫలం ప్రాప్తమవుతుంది. కాని రోజాను గూర్చి అల్లాహ్ తాలా ఇలా తెలియ జేయుచున్నాడు. రోజా అంశం ప్రత్యేకమైనది. అది కేవలం నా కోసమే పాటించబడుతుంది. నేనే అందుకు ప్రతిఫలమును. దాసుడు నా కోసం మాత్రమే తన కోరికలను, అన్నపానియాలను మానుకుంటున్నాడు. రోజా పాటించే వ్యక్తి రెండు సందర్భాలలో అత్యంతానందం పొందుతాడు. ఒకటి – ఇఫ్తార్ (ఉపవాస విరమణ) సమయములో, రెండవది – సర్వలోకాల సంరక్షకున్ని సందర్శించి నప్పుడు. రోజా పాటించే వ్యక్తి నోటి నుండి వెలువడే వాసన అల్లాహ్‌కు కస్తూరి సువాసన కన్న ఎంతో ప్రీతికరమైనది. రోజా ఒక డాలు వంటింది. రోజా పాటించు వ్యక్తి అశ్లీల వాతవరణానికి, అలజడికి, గందర గోళంనకు దూరముండాలి. ఎవరైనా దూషించినచో నేను ఉపవాస వ్రతమును పాటిస్తున్నాని సమాధానం ఇవ్వాలి." (బుఖారి, ముస్లిం)

హ్జ్రత్ అబూహురైరా (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు:

" ఏ వ్యక్తి అయితే పూర్తి విశ్వాస స్పృహతో , ఆత్మ పరిశీలనా భావంతో రమజాన్ రోజాలు పాటిస్తాడో అతను చేసిన పూర్వ పాపాలన్నీ మన్నించబడతాయి."

(బుఖారి, ముస్లిం)

ఆత్మపరిశీలనా భావంతో అనగా ఉపవాస వ్రతాన్ని కేవలం దైవ ప్రసన్నత కోసం పరలోక ప్రతిఫలాపేక్షతో మాత్రమే పాటించాలి. రోజా లక్ష్యానికి వ్యతిరేకమైన పనికి మాలిన విషయము లన్నింటిని విడనాడాలి.

**రోజా లక్ష్యం:**

మనిషిలో దైవభీతిని కల్గించడమే రోజా యొక్క లక్ష్యం. రోజా లక్ష్యాన్ని వివరిస్తూ పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుచున్నది. "మీలో (దైవం పట్ల ) భయభక్తులు జనింప జేయుటకు ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది."

(బఖ్రాహ్:183)

దైవభీతి పారాయతణను తఖ్వా అంటారు. అంటే అంతరంగములో దేవుని పట్ల నిజమైన భయభక్తులు, స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు జనించి పెంపొందే సద్గుణ సంపత్తికి మారుపేరే ఈ తఖ్వా. దేవుని పట్ల అచంచల విశ్వాసంతో పాటు, ఆయన మానవ శ్రేయస్సును కోరే మహోపకారి. అమిత దయామయుడన్న పూర్తి స్పృహ కలిగి ఉన్నప్పుడే మనిషిలో నిజమైన ప్రేమభావన పెల్లుబీకుతుంది. అలాగే దేవుడు దుష్టులను, దుర్మార్గులను కఠినముగా శిక్షించు ఉగ్రుడు అనే స్పృహ కలిగి ఉన్నప్పుడే అంతర్యంలో దైవం పట్ల నిజమైన భయభక్తులు జనిస్తాయి.

## శుభప్రదమైన రమజాన్‌తో తహ్‌రీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధము

తహ్‌రీకె జదీద్ స్థాపకులు హ్జ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (రజి), శుభప్రదమైన రమజాన్ మాసముతో తహ్‌రీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధమును వివరించుచూ ఇట్లు ప్రస్తావించిరి

"మీరు రమజాన్ ద్వారా ప్రయోజనము కోరుచున్నచో తహ్‌రీకె జదీద్‌ను అనుసరించుము. **సాధారణ జీవితము గడుపుట, శ్రమించుట, త్యాగమును అలవర్చుకొనుటయే తహ్‌రీకె జదీద్.** మీకు ఈ పాఠము నేర్పుటకే రమజాన్ వస్తూ వుంటుంది. కనుక ఏ ఉద్దేశముకై రమజాన్ వచ్చినదో ఆ ఉద్దేశమును పొందుటకు కృషి చేయుము. తన రమజాన్ తహ్‌రీకె జదీద్‌ను తలపించే విధముగా, తన తహ్‌రీకె జదీద్ రమజాన్‌ను తలపించే విధముగా ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. రమజాన్ మన అహంను చంపవలెను. తహ్‌రీకె జదీద్ మన ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించవలెను. రమజాన్‌తో లబ్ధిపొందమని మీతో నేను అను ఉద్దేశమేమనగా మీరు తహ్‌రీకె జదీద్ ఉద్దేశాలను, లక్ష్యాలను రమజాన్ కోణంలో అర్థం చేసుకొనుము. తహ్‌రీకె జదీద్ వైపు దృష్టి మళ్ళించమని నేను మీకు చెప్పడమనగా రమజాన్ స్థితిగతులను తమలో అలవర్చుకొనుమని అర్థము. నిజమైన, వరుస త్యాగమును అలవర్చుకొనుము. **స్వచ్ఛమైన త్యాగము చేయనిదే గడిచిన రమజాన్ వాస్తవానికి రమజాన్ కాదు. ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించకుండా గడిచినది తహ్‌రీకె జదీద్ కాదు.**"

(జుమా ప్రసంగము: దివి 4 నవంబరు 1938)

ఈ విషయము గురించి 11 నవంబరు 1938 తేదీన ప్రసంగించిన ఖుత్బా చివరలో తహ్‌రీకె జదీద్ చందాదారుల కొరకు ప్రత్యేక దుఆలకు పిలిపునిచ్చుచు ఇట్లు తెలిపిరి.

"రమజాన్ మాసములో రానున్న తుది పక్షము రోజులను గత తహ్‌రీకె జదీద్ త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపటకు, భవిష్యత్తులో శక్తి లభించుటకు వినియోగించుము. గతములో త్యాగము సమర్పించు అనుగ్రహము పొందిన వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపవలెను. దుఆ చేయు ప్రతి వ్యక్తి త్యాగము చేసిన ప్రతి ఒక్కరి కొరకు దుఆ చేయవలెను. ధర్మ వైభవము, జమాఅతు అభివృద్ధికై తాను సమర్పించిన త్యాగము వలన అల్లాహ్ అతని పై అనుగ్రహములు, వరములు కురిపించుగాక! ఎంతటి ప్రేమ, స్వచ్ఛతతో అతడు అల్లాహ్ మార్గములో త్యాగము చేసినాడో అదే స్థాయిలో అతనికి అల్లాహ్ ప్రేమ, శుభములు కలుగుగాక!"

(అల్ ఫజల్: 15 నవంబరు 1938, పేజి 4)

దిన పత్రిక అల్‌ఫజల్ 29 నవంబర్ 1938 ప్రకటన ప్రకారము అహ్మదియ్యా సంస్థ నిష్ఠాపరులైన సభ్యులు రమజాన్ మాసపు 15 రోజులలోనే తమ వాగ్దానము మేరకు తహ్‌రీకె జదీద్ చందాను 100% అందించి అల్లాహ్ అనుగ్రహ, శుభములను పొందుటకు ప్రయత్నించు ఆచారము కొనసాగుచున్నది. అల్లాహ్ దయ వలన మనము మన జీవితములో మరొకసారి ఆకాశపు ఏనలేని అనుగ్రహములు, శుభములు గల రమజాన్ మాసములో అడుగు పెట్టబోవుచున్నాము. కావున తహ్‌రీకె జదీద్ సహాయకులు జమాఅతు గత గొప్ప సాంప్రదాయమును కొనసాగించుచు **20 రమజాన్ అనగా 14 మే 2020 వరకు తాము వ్రాయించిన చందాలను పూర్తిగా అందించి హుజ్రత్ అమీరుల్ ముమినీన్ గారి ఆమోదిత దుఆల నుండి కూడ పెద్ద భాగము పొందగలరు.** అల్లాహ్ మనందరికి ఈ అమూల్యమైన అనుగ్రహము ప్రసాదించుగాక! ఆమీన్

గౌ॥ జిల్లా/స్థానిక అమీర్లు, అధ్యక్షులు/తహ్‌రీకె జదీద్ కార్యదర్శులు, ముబల్లిఘ్ ఇంచార్జి గార్లను కోరునది ఏమనగా! దయచేసి తమ తమ జమాఅతులలో వంద శాతం చందా చెల్లించిన వారి జాబితాలను 14 మే 2020 లోపు పోస్టు ద్వారా, 20 మే 2020 వరకు ఫ్యాక్స్ లేదా ఇ-మెయిల్ ద్వారా వకాలతె మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్‌నకు పంపగలరు. ఇటుల అన్ని జమాఅత్‌లను కలిపి ఒకే జాబితా 29 రమజాన్ సామూహిక దుఆ కొరకు సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారికి పంపబడును. జజాకుముల్లాహ్.

ఇట్లు

వకీలుల్ మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్.

# జుమా ప్రసంగం

నేడు వ్యాపిస్తున్నటు వంటి కరోనా వైరస్ ప్రభావరీత్యా ప్రపంచ పరిస్థితులను చూసినచో ఆ వైరస్ మన వారినే కాకుండా అన్యులను కూడ ఇబ్బందులకు గురి చేస్తున్నది. ప్రజలు ఉత్తరాలు వ్రాస్తూ తమ వ్యాకులతను తెలియజేస్తూన్నారు.

నేను కూడ గత కొన్ని సంవత్సరాలుగా “ హజ్రత్ మసీమ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ తరువాత, ప్రత్యేకించి వారు (అ) ప్రపంచానికి కష్టాలను, ఆకాశ ఆపదలను గూర్చి హెచ్చరించిన తరువాత ప్రపంచములో తూఫాన్‌లు, భూకంపాలు, వైరస్‌ల సంఖ్య గణనీయముగా పెరిగిపోయింది అని తెల్పుచూ వస్తున్నాను. సాధారణముగా ఈ వైరస్‌లు, ఈ ఆపదలు మీరు మీ సృష్టికర్త హక్కులను చెల్లించండి, అతని ప్రాణుల హక్కులను చెల్లించండి, అతని దాసుల హక్కులను చెల్లించండి అని మానవులను జాగరుకులను చేయడం కొరకు వస్తున్నాయి.

నిశ్చయముగా సానుభూతిని చూపండి. కాని జాగ్రత వహించండి. అట్టి ప్రభావం నుండి రక్షించుకోవడం కూడ అనివార్యము. దాని ప్రభావం నుండి తమను తాము కాపాడుకోండి. కావున ఈ సూచనల ద్వారా మనం గుణపాఠంను నేర్చుకోవాలి. స్వచ్ఛంధ సేవకులు ఇలాంటి జాగ్రతలను తప్పకుండా పాటించాలి.

నేను మరల తెల్పు విషయమేమనగా, వ్యాపారాలు చేస్తున్న అహ్మదీయులకు నేను తెల్పు విషయమేమనగా, అహ్మదీయులు ఏ వ్యాపారం చేస్తున్నప్పటికి ఈ రోజులలో ప్రత్యేకించి అధిక లాభాపేక్షతో వ్యాపారాలు చేయకూడదు. అధిక లాభాపేక్షతో వ్యాపారం చేసే బదులు, ప్రత్యేకించి నిత్యవసర వస్తువులను, ఇతర అత్యవసర సరుకులను అధిక ధరలకు కాకుండా తక్కువ లాభంతో విక్రయించుటకు ప్రయత్నించగలరు.

ఇప్పుడు నేను కొన్ని రోజుల క్రితం మృతి చెందినటు వంటి ఒక మన స్వచ్ఛమైన సేవకుడు, జమాఅత్ సేవకుడు గౌ॥ నాసిర్ అహ్మద్ సయీద్ గారిని గూర్చి తెలియజేయుదును. వీరు ఏప్రిల్ 5వ తేదిన దైవాదేశం మేరకు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

అల్లాహ్ తాలా ఈ కీర్తి శేషుడిని కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి శ్రీమతికి కూడ ఆరోగ్యవతమైన జీవితాన్ని ప్రసాదించుగాకా!, సహనంను, ఓర్పును అందించుగాకా!, నేను ముందుగా తెల్పినట్లుగా వారి కుమారుడికి మరియు వారి వారసులకు కూడ ఖిలాఫత్ మరియు జమాఅత్‌తో విధేయతతో కూడిన అనుబంధాన్ని పెంచుగాకా!.

ఈ వైరస్ వలన మృతి చెందిన అహ్మదీయులందరితో కూడ అల్లాహ్ తాలా కరుణా, దయా గుణంతో వ్యవహరించుగాకా!, ప్రతి ఒక్కరితో అల్లాహ్ తాలా ఉత్తమముగా వ్యవహరించుగాకా!. ఎవరితో ఏం జరుగుతుంది అనే విషయం అల్లాహ్ తాలాకు తెలుసు. ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా కరుణను, దయను పోందువారు కావాలని మనం దుఆలు చేద్దాం.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 10 **ఏప్రిల్** 2020 ( 10 షహాదత్ 1399 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, లండన్‌లో ప్రసంగించిన జుమా ప్రసంగం.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నేడు వ్యాపిస్తున్నటు వంటి కరోనా వైరస్ ప్రభావరీత్యా ప్రపంచ పరిస్థితులను చూసినచో ఆ వైరస్ మన వారినే కాకుండా అన్యులను కూడ ఇబ్బందులకు గురి చేస్తున్నది. ప్రజలు ఉత్తరాలు వ్రాస్తూ తమ వ్యాకులతను తెలియజేస్తూన్నారు. తమ మిత్రులు, సమీప బంధువులు అనారోగ్యానికి గురి కావడం వలన, అది ఏ రకమైన వ్యాధి అయినను వీరు కలత చెందుతున్నారు. ఒకవేళ ఎవరైన అనారోగ్యమునకు గురైనను లేదా బలహీనముగా ఉన్నను ఎక్కడ ఆ వైరస్ కోరలలో చిక్కుకుంటామో అని అధికులు ఈ పరిస్థితులలో ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. అహ్మదీయులలో కూడ కొందరు ఈ వైరస్ బారిన పడ్డారు. మొత్తానికి ఒక సమస్య ప్రపంచాన్ని చుట్టుముట్టింది. ఒక మురబ్బీ గారు అసలు ఏం జరుగుతుంది, ఏం జరుగబోతుందో అర్థం కావడం లేదని నాకు ఉత్తరము వ్రాసారు. వారి ఆందోళన నిజమైనదే. ప్రపంచములో ఏం జరుగుతుందో సరిగా అర్థం కాకపోవడము కూడ వాస్తవమే. కాని అల్లాహ్ తాలా ఈ పరిస్థితులను గూర్చి, నేటి కాలపు ఆందోళనలను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. **వ ఖాలల్ ఇన్‌సాను మా లహా** (జిల్‌జాల్ :4) మానవుడు దీనికేమయ్యను?అని అనును.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఫిబ్రవరి 1920వ సం॥లో అనగా నేటి నుండి వంద సంవత్సరాలకు పూర్వము బహుశా వైరస్‌లను, కరువు కాటకాలను మరియు తూఫాన్‌లను గూర్చి ప్రస్తావించుతూ పై సూక్తిని సంక్షిప్తముగా వివరిస్తూ ఇలా తెల్పినారు: గతంలో ఒకటి రెండు మహామ్మారి వైరస్‌లు, సంకటంలు మాత్రమే ఎదురయ్యేవి. కాని నేటి కాలంలో సంకటంల ద్వారము తెరువబడినట్లుగా ఉన్నది. (సేకరణ: ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 6, పుట 387, జుమా ప్రసంగం ఫిబ్రవరి 6, 1920)

నేను కూడ గత కొన్ని సంవత్సరాలుగా “ హజ్రత్ మసీమ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ తరువాత, ప్రత్యేకించి వారు (అ) ప్రపంచానికి కష్టాలను, ఆకాశ ఆపదలను గూర్చి హెచ్చరించిన తరువాత ప్రపంచములో తూఫాన్‌లు, భూకంపాలు, వైరస్‌ల సంఖ్య గణనీయముగా పెరిగిపోయింది అని తెల్పుచూ వస్తున్నాను. సాధారణముగా ఈ వైరస్‌లు, ఈ ఆపదలు మీరు మీ సృష్టికర్త హక్కులను చెల్లించండి, అతని ప్రాణుల హక్కులను చెల్లించండి, అతని దాసుల హక్కులను చెల్లించండి అని మానవులను జాగరుకులను చేయడం కొరకు వస్తున్నాయి. కావున ఈ పరిస్థితులలో మనం కూడ స్వయముగా గతంలో కంటే ఎక్కువగా అల్లాహ్ తాలా ఆస్థానములో మోకరిల్లుచూ, ప్రపంచాన్ని కూడ హెచ్చరించవలెను. సాధారణముగా కొన్ని వ్యాధులు, వైరస్‌లు లేదా తూఫాన్‌లు వంటివి ప్రపంచంలో వచ్చినప్పుడు సృష్టి ధర్మముగా వాటి ప్రభావం అందరిపై పడుతుంది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు కూడ ఈ విషయాన్ని తెలియజేశారు. కొన్ని ఆపదలకు మనకు ఎలాంటి సంబంధం లేకున్నప్పటికి, ఈ ప్రపంచములో మనం నివసిస్తున్నందు వలన అనేక అంశాలలో అనగా ఉదా॥ వైరస్‌లు, కరువు కాటకాలు వంటి

వాటిలో కొద్ది మేరకు మనం కూడ ప్రభావితులం అవుతుంటాము. అనగా మనం కూడ వాటి కోరలలో చిక్కుకుంటాము, మనపై కూడ వాటి ప్రభావం పడుతుంది. అంతేగాని దైవ సంస్థలు పూర్తి స్థాయిలో అట్టి ఆపదల నుండి సురక్షితముగా ఉండడం అసాధ్యం. మరల వారిట్లు తెల్పినారు: ఎందుకనగా ఇది దైవ ఔచిత్యమునకు భిన్నమైనది. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 6, పుట 387-388, జుమా ప్రసంగం ఫిబ్రవరి6, 1920)

అయినా కూడ విశ్వాసులు ఈ కష్ట కాలంలో అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లుతూ, అతని కృతజ్ఞత భరిత దాసుడిగా జీవితాన్ని కొనసాగిస్తుంటారు. మొత్తానికి నేను తెల్పినట్లుగా ఈ సంక్లిష్ట సమయంలో మనం ప్రత్యేక శ్రద్ధతో అల్లాహ్ సన్నిధిలో అధికముగా మోకరిల్లవలెను. ఆపై అతని కరుణను, దయను యాచించవలెను. అందుకోసమే ప్రతి అహ్మదీయుడు గతంలో కన్న ఎక్కువగా అల్లాహ్ ముందు మోకరిల్లుటకు ప్రయత్నించవలెను. ఈ వైరస్ ఒక సంకేతమని, జాగ్రతలు తీసుకోవలసిన అవసరం లేదని, వైద్యం చేయించు కోవలసిన అవసరం లేదని కొందరు ప్రజలు కొన్ని రకాల సమీక్షలు, అభిప్రాయాలు వెల్లడిస్తుంటారు. ఇలాంటి సమీక్షలు ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తుంటాయి. ఇది సంకేతమనే విషయం మనకు తెలియదు. ఇది ఒక ప్రత్యేక సంకేతమా లేక సాధారణ సంకేతమా అనే విషయం ఖచ్చితముగా మనకు తెలియదు. మొత్తానికి నేను ఇప్పుడే తెల్పినట్లుగా మరల తెల్పుచున్నాను. కొన్ని జుమా ప్రసంగాలకు ముందు ఈ వైరస్‌ను గూర్చి మొదట్లో ప్రస్తావించినప్పుడు కూడ భూమ్యాకాశములకు చెందిన ఆపదల సంఖ్య హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ తరువాత గణనీయముగా పెరిగిపోతుందనే విషయాన్ని తెలియజేశాను. కావున సాధారణముగా దీనిని ఒక చిహ్నముగా భావించవచ్చును కాని, కొందరు ఈ వైరస్‌ను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కాలంలో విజృంభించిన ప్లేగువ్యాధితో పోల్చుతూ, ఆపై నవూజు బిల్లాహ్ ఈ వైరస్ భారిన పడిన లేదా ఈ వైరస్ వలన మరణించిన అహ్మదీయుల విశ్వాసం బలహీనముగా ఉన్నదని రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. ఇలా మాట్లాడు హక్కు ఎవరికి లేదు.

ప్లేగ్ వ్యాధి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొరకు ఒక సంకేతముగా వెలువడింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వ్యాధితో మృతి చెందినవారిని షహీద్ (అమరలుగా) పేర్కొన్నారు. (సహి బుఖారి, కితాబుత్తిబ్, బాబ్ మా యజ్‌కురు ఫిత్తాఊన్ హదీస్ 5733). కాని ఏది ఏమైనప్పటికి, ప్లేగ్ వ్యాధి ఒక సంకేతముగా వెలువడినందున, అల్లాహ్ తాలా కూడ దానిని గూర్చి ప్రత్యేకముగా తెల్పినందున ఈ వ్యాధిని ఒక సంకేతముగా వారు (అ) ప్రకటించారు. పైగా ఈ వ్యాధిని గూర్చి జమాఅత్ సభ్యులకు మార్గదర్శకాలు కూడ ఇవ్వడం జరిగింది. కావున వారి కాలంలో వచ్చినటు వంటి ప్లేగ్ వ్యాధికి ఒక ప్రత్యేకత గలదు. అయినా కూడ ఆ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సభ్యుల నుద్దేశించి, ఒక సందర్భములో ముఫ్తిగారితో పత్రికలలో ఈ విధముగా ప్రకటించమని తెల్పినారు. నేను మన జమాఅత్ సభ్యుల కొరకు చాలా దుఆలు చేస్తున్నాను. అల్లాహ్‌యే ఈ జమాఅత్‌ను కాపాడును గాకా!. కాని మరల వారిట్లు తెల్పినారు: కాని పవిత్ర ఖుర్‌ఆన్ ఆధ్యాయం ద్వారా తెలియున దేమనగా, దేవుడు తన ప్రకోపాన్ని ప్రదర్శించునప్పుడు చెడ్డవారితో పాటు కొంత మంది మంచి వారు కూడ ఆ ప్రకోపానికి బలి అవుతుంటారు. వారి తుది ఫలితము వారి వారి కార్యాచరణలను అనుసరించి వెలువడుతుంది. అంతేగాని పుణ్యాత్ములు ప్రభావితం కాకపోవడం అంటూ ఉండదు. పుణ్యాత్ములు కూడ బలిఅవుతుంటారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారు ముందుగా తెల్పినట్లుగా, ఇది సృష్టి ధర్మము. కావున అది ప్రభావం చూపుతుంది. మరల హుజూర్ (అ) ఇట్లు తెల్పిరి. ఆలోచించండి! నూహ్ కాలం నాటి తుఫాన్‌కు అందరు బలి అయ్యారు. నూహ్ వాగ్దానం, వారి నిదర్శనాలు ఏమిటనే విషయం ప్రతి పిల్లవాడికి, పెద్దలకు, పురుషులకు, మహిళలకు తెలియలేదు. అయినా కూడ వారు తూఫాన్‌లో కొట్టుకపోయారు. మరల వారిట్లు తెల్పిరి. ధర్మ యుద్ధాల ద్వారా లభించిన విజయాలన్ని ఇస్లాం సత్యతకు నిదర్శనము. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుచరులు కూడ ధర్మ యుద్ధాలలో పాల్గొన్నారు. ఆ ధర్మ యుద్ధాల వలన విజయాలు చేకూరాయి. తరువాత నలుగురు ఖలీఫాల కాలంలో కూడ ధర్మ యుద్ధాలు జరిగాయి. ఆ యుద్ధాలలో కొన్ని చోట్ల పరాజయం కూడ లభించింది, కాని అధికముగా విజయాలే చేకూరాయి. ఒకచోట వారిట్లు తెల్పినారు. ఇవన్నిము ఇస్లాం సత్యత కోసం నిదర్శనాలే. మరల వారిట్లు తెల్పినారు: కాని ప్రతి యుద్ధంలో అవిశ్వాసులతో పాటు ముసల్మానులు కూడ మృతి చెందారు. అంతేగాని నిదర్శనం కోసం కేవలం అవిశ్వాసులు మాత్రమే యుద్ధాలలో మృతి చెందలేదు. మొత్తానికి ధర్మ యుద్ధం ఒక సంకేతమే అఅయినను ఆయా యుద్ధాలలో ముసల్మానులు కూడ మృతి చెందారు. మరల ఇట్లనిరి. కాని మృతి చెందిన ముసల్మానులు అమరులుగా కీర్తించబడ్డారు. మరల వారిట్లు తెల్పినారు: అదే విధముగా ప్లేగు వ్యాధి కూడ మన జమాఅత్ కొరకు ఒక సంకేతమే. కాని ఈ సంకేతములో కూడ మన జమాఅత్ సభ్యులు కొందరు మృతి చెందడం కూడ సహజం. మరల వారిట్లు తెల్పిరి: కావున ముందుగా దేవుని హక్కులను చెల్లించండి, ఆపై మీ మనోభావాలను పవిత్రముగా మార్చుకొండి. ఆ తరువాత దేవుని ప్రాణుల హక్కులను చెల్లించండి. మరల ఇట్లనిరి: దేవునిపై స్వచ్ఛమైన విశ్వాసాన్ని కనబర్చండి. వినమ్రతతో దేవుని సన్నిధిలో దుఆలు యాచించండి. నీవు దేవుని సన్నిధిలో రోదిస్తూ దుఆలు చేయని రోజంటూ ఉండకూడదు. మరల ఇట్లు తెల్పిరి. ఆ తరువాత అందుబాటులో ఉన్న అవకాశాలను ఉపయోగించు కొనుము. అనగా బహ్యాముగా కూడ తగు జాగ్రతలు తీసుకోగలరు, వాటిని పాటించడం కూడ తప్పనిసరి. మరల ఇట్లనిరి. మీలో ఎవరైన దైవ నిర్ణయం మేరకు ప్లేగు వ్యాధికి గురి అయినచో అతని పట్ల, అతని కుటుంబ సభ్యుల పట్ల పూర్తి సానుభూతిని కనబర్చండి. సాధ్యమైనంత వరకు వారికి సహాయము నందించండి. అతని వైద్యానికి అయ్యే ఖర్చును భరించండి. అన్ని విధాలుగా సహకరించండి. మరల ఇట్లు తెల్పిరి: కాని గుర్తుంచుకోండి. సానుభూతి అనగా అతని విషపు శ్వాసను పీల్చుకోవడం లేదా అతని దుస్తువుల ద్వారా ప్రభావితం కావడం కాదు. (మల్ఫూజాత్ సంపుటి 9, పుట251-253)

నిశ్చయముగా సానుభూతిని చూపండి. కాని జాగ్రత వహించండి. అట్టి ప్రభావం నుండి రక్షించుకోవడం కూడ అనివార్యము. దాని ప్రభావం నుండి తమను తాము కాపాడుకోండి. కావున ఈ సూచనల ద్వారా మనం గుణపాఠంను నేర్చుకోవాలి. స్వచ్ఛంధ సేవకులు ఇలాంటి జాగ్రతలను తప్పకుండా పాటించాలి. ఉదా॥ నేడు మాస్కులను ధరించండి అని తెల్పుచూ ఇతర సూచనలు కూడ ఇస్తున్నారు. కావున అట్టి సూచనలను కూడ





తప్పకుండా పాటించాలి. అదే విధముగా అనవసరముగా ఇతరుల ఇళ్ళలోకి వచ్చి పోవడాలను చేయకూడదు. ప్రభుత్వం వారించిన తరువాత అట్టి చర్యలకు పాల్పడకుండా జాగ్రతగా ఉండాలి.

ప్రస్తుతం యు.కేలో ప్రభుత్వం వారించినను, ఆదేశించినను ప్రజలు పార్క్‌లలో సమూహాలుగా కూర్చుంటున్నారు. కాలినడక కోసం వెళ్ళుటకు, స్వచ్చమైన వాతవరణంలో కొద్ది సేపు కాలక్షేపం చేయడం కోసం మాత్రమే అనుమతించడం జరిగింది. అంతేగాని పార్క్‌లో ఏకమై వంటావార్పులు చేసుకోవడం కోసం కాదు. అనేకులు ఇలా చేస్తున్నారు. ఇది తప్పుడు పద్దతి. ప్రభుత్వం పదే పదే ఇటువైపు శ్రద్దను కనబర్చుతుంది. కార్లలో కూర్చొని ప్రయాణిస్తుంటారు. ఒకవేళ వ్యాయామం చేయడం కోసం, స్వచ్ఛమైన గాలి కోసం బయటికి వెళ్ళదలచినచో కాలి నడకన వెళ్ళండి, లేదా ఇంటి నుండి సైకిల్ పై వెళ్ళండి. అంతేగాని కార్లలో అందరు కలసి ప్రయాణం చేయడం పొరపాటు. ప్రస్తుతం కౌన్సిలర్‌లు కార్ల పార్కింగ్‌ను ఎత్తివేస్తున్నారు. కార్లలో రావద్దని, పార్కింగ్‌కు అనుమతి లేదని ప్రకటనలు కూడ చేస్తున్నారు. మొత్తానికి అహ్మదీయులు ఇలాంటి పనులు చేయకూడదు. సహాయకులుగా విధులు నిర్వహించు వారు, ఇక్కడి ఖుద్దాముల్ అహ్మదియ్య అనేక మంది స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసింది. ఇతరులు కూడ సేవలు అందిస్తున్నారు. వారందరు జాగ్రతలు పాటిస్తూ, దుఆలు చేస్తూ వారికి అప్పగించిన బాధ్యతలను నిర్వహించుటకు ప్రయత్నించగలరు. ఏ మాత్రం అజాగ్రతగా ఉండ కూడదు. అనవసరముగా మిమ్ములను మీరు చిక్కులలో పడవేసుకోకండి. అజాగ్రతను మూర్ఖత్వం అంటారు గాని, వీరత్వం అనరు. కేవలం మూర్ఖత్వమే అంటారు. అందుకే చాలా జాగ్రతలను పాటించాలి.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు. " దురదృష్టవశాత్తు ఎవరైన ఈ వ్యాధితో మృతి చెందినచో వారు అమరులుగా పరిగణించ బడుతారు. కావున వారికి స్నానం చేయించవలసిన అవసరం గాని, శవ వస్త్రమును తొడిగించ వలసిన అవసరం గాని లేదు. వారితో కూడ అమరులతో వ్యవహరించినట్లుగానే వ్యవహరించబడును. ఈ ఆదేశం ఆ నాటి ప్లేగ్‌వ్యాధికి చెందినది. .....ఇక్కడి ప్రభుత్వం కొద్ది మేరకు సౌలభ్యాన్ని కల్పిస్తుంది. అనగా స్నానం చేయించవచ్చును, శవ వస్త్రమును తొడిగించ వచ్చును. కాని వారి కాలంలో పరిస్థితులు అనుకూలంగా లేనందున ఎలాంటి అవసరం లేదని వారు (అ) తెల్పినారు. మరల వారు (అ)ఈ విషయంలో ఎంతో శ్రద్దను చూపించారు. అనగా గృహాలను శుభ్రముగా ఉంచుకోవాలని పదే పదే సూచించారు. మరల వారు గృహాలను శుభ్రముగా ఉంచుకుంటూ, దుస్తువులను కూడ శుభ్రముగా ఉంచుకోవాలని తెల్పినారు. దుస్తువులను శుభ్రముగా ఉంచుకుంటూ మురికి కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రముగా ఉంచుకోవాలి. ఇక్కడి మురికి కాలువలన్నియు భూలోపలి భాగంలోనే ఉన్నాయి. కాని అభివృద్ధి చెందని దేశాలలో మురికి కాలువలు రోడ్ల ప్రక్కనే ఉంటాయి. కావున మురికి కాలువలను తప్పకుండా శుభ్రం చేసుకోవాలి.మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రత్యేక శ్రద్దను కనబర్చుతూ ఇలా తెల్పినారు. అన్నింటికన్న ముందుగా మీ మనస్సులను స్వచ్ఛ పర్చుకొనుము, దేవునితో శాంతి ఒప్పందమును కుదుర్చుకొనుము.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 253).

నేడు వ్యాపిస్తున్న ఈ వైరస్ వలన ఏర్పడిన పరిస్థితులలో మనతో పాటు ప్రతి ఒక్కరు ప్రభావితులవుచున్నారు. నేను ముందుగా తెల్పినట్లు ఈ విషయాన్ని వాౖసేవారు వ్రాస్తున్నారు. కావున ఈ విషయాల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. మన కోసం దుఆల మార్గం తెరిచే ఉన్నదనే విషయాన్ని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలా మన కోసం దుఆల మార్గాలను ఇంకా తెరుచునని, మన దుఆలను స్వీకరించుననే నమ్మకంతో మనం అల్లాహ్ తాలా సన్నిధిలో అధికముగా మోకరిల్లవలెను. ఒకవేళ స్వచ్ఛతతో అతని ఆస్థానంలో మోకరిల్లినచో అతడు తప్పకుండా స్వీకరిస్తాడు. ఏ విధముగా స్వీకరించబడుతుందనే విషయాన్ని అతడే బాగుగా ఎరుగును. సాధారణముగా తమ కొరకు, తమ కుటుంబీకుల కొరకు, తమ బంధువు మిత్రుల కొరకు, జమాఅత్ సభ్యుల కొరకు, మానవతా దృక్పథంతో ప్రజలందరి కొరకు దుఆలు చేయవలెను. ప్రపంచములో అనేక మంది వద్ద అనగా వీరిలో అహ్మదీయులు కూడ ఉన్నారు. జాగ్రత్తలు పాటించు సామాగ్రి గాని, వైద్య సౌకర్యాలు గాని , అన్నపానియాలకు చెందిన సరుకులు గాని అందుబాటులో లేవు. అల్లాహ్ తాలా వారిని కూడ కరుణించుగాకా! మనందరిని కూడ కరుణించుగాకా! అల్లాహ్ తాలా వారిపై, మనందరిపై తన దయను కురిపించుగాకా!. ఈ విపత్కర పరిస్థితులలో ప్రతి అహ్మదీయుడి వరకు జమాఅత్ పరంగా నిత్యవసర సరుకులు అందించుటకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటాము. అయినా కూడ కొంత మంది వరకు చేరకపోవచ్చును. నిత్యవసర సరుకులు, మందులను ప్రతి అహ్మదీయుని ఇంటి వరకు పంపిణి చేయుటకు ప్రయత్నించి న్నప్పటికి ఎక్కడో ఒక చోట కొందరికి అందకపోవచ్చును. కేవలం అహ్మదీయుల వరకే కాకుండా అవసరమున్న ప్రతీచోట ఇతరులకు కూడ నిత్యవసర సరుకులను, మందులను అందించుటకు ప్రయ్నతించడం జరుగుతుంది. నిస్వార్థముగా, కేవలం స్వచ్ఛమైన సానుభూతితో సేవ చేయడం జరుగుతుంది. అయినా కూడ కొందరు స్వార్థపూరిత మీడియా ప్రతినిధులు లేదా పేరు గాంచిన ఉలమాలు అహ్మదీయులు కేవలం వారి ప్రచార మార్గాలను తెర్చుకోవడం కోసం, తమ మత ప్రచారం చేసుకోవడం కోసం స్వచ్ఛంధ సేవ పేరుతో నిత్యవసర సరుకులను, మందులను పంపిణి చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. మొత్తానికి వారి ఆరోపణలు మనపై ఎలాంటి ప్రభావాన్ని చూపవు. అల్లాహ్ తాలా మన సంకల్పాన్ని, మన ఆలోచన విధానాలను బాగుగా ఎరుగును. నేను మరల తెల్పుచున్నాను. ఈ రోజులలో ప్రత్యేకించి దుఆలు, దుఆలు మరియు దుఆలు అధికముగా చేయండి. అల్లాహ్ తాలా జమాఅత్‌ను అన్ని విధాలుగా, జమాఅత్ సభ్యులను అన్ని విధాలుగా, జమాఅత్ మొత్తాన్ని కూడ అన్ని విధాలుగా రక్షించుగాకా, అల్లాహ్ తాలా నాతో పాటు మీ అందరికి కూడ దుఆలు చేయు భాగ్యమును, దుఆలు స్వీకరించబడు అదృష్టాన్ని కల్పించుగాకా!.

నేను మరల తెల్పు విషయమేమనగా, వ్యాపారాలు చేస్తున్న అహ్మదీయులకు నేను తెల్పు విషయమేమనగా, అహ్మదీయులు ఏ వ్యాపారం చేస్తున్నప్పటికి ఈ రోజులలో ప్రత్యేకించి అధిక లాభాపేక్షతో వ్యాపారాలు చేయకూడదు. అధిక లాభాపేక్షతో వ్యాపారం చేసే బదులు, ప్రత్యేకించి నిత్యవసర వస్తువులను, ఇతర అత్యవసర సరుకులను అధిక ధరలకు కాకుండా తక్కువ లాభంతో విక్రయించుటకు ప్రయత్నించగలరు. మానవ సేవ చేయు రోజులు ఇవే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సానుభూతి దృక్ఫథంను ఏర్పర్చుకొమ్మని ప్రోత్సహించడం జరిగింది. దేవుని

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ప్రాణుల హక్కులను చెల్లించు రోజులు కూడ ఇవే. వీటి ద్వారా దేవుని సామీప్యతను కూడ పొందవచ్చును. కావున అనవసరపు లాభాపేక్షతో గాకుండా, సానుభూతి దృక్పథంతో ఈ రోజులలో వ్యాపారం చేయు భాగ్యమును అల్లాహ్ తాలా ప్రతి వ్యాపారస్థుడికి అందించుగాకా!.

ఇప్పుడు నేను కొన్ని రోజుల క్రితం మృతి చెందినటు వంటి ఒక మన స్వచ్ఛమైన సేవకుడు, జమాఅత్ సేవకుడు గౌ॥ నాసిర్ అహ్మద్ సయీద్ గారిని గూర్చి తెలియజేయుదును. వీరు ఏప్రిల్ 5వ తేదిన దైవాదేశం మేరకు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

నాసిర్ అహ్మద్ సయీద్ గారు 1951వ సం॥ సియాల్కోట్ జిల్లాలోని దస్కా గ్రామములో తాజ్ దీన్ గారి కుటుంబంలో జన్మించారు. వీరి తండ్రి గారి పేరు తాజ్ దీన్. వీరు జన్మత: అహ్మదీయులు. విద్యాభ్యాసం ఎక్కువగా చేయలేదు. 8వ తరగతి వరకు చదువుకున్నారు. 1973లో నజారత్ ఉమూరే అమా ఆధ్వర్యంలో అంతరంగిక రక్షకుడిగా వీరు నియమితులైనారు. ఆ తరువాత 1983లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రబ్వానుండి ప్రస్థానం చేసిన రెండు సంవత్సరాల తరువాత అనగా 1985లో వీరి నియామకంను కూడ రబ్వా నుండి లండన్‌కు మార్చడం జరిగింది. బహుశా నాకు తెలిసినంత వరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ ఏప్రిల్ 1984వ సం॥లో ప్రస్థానం చేశారు. మొత్తానికి వీరి నియామకం 1985లో రబ్వా నుండి లండన్‌కు మార్చడం జరిగింది. అలా వీరు సేవలందిస్తూ ఉన్నారు. వయస్సు దృష్ట్యా వీరిని కార్యాలయ నిబంధనల మేరకు అక్టోబర్ 2010లోనే పదవి విరమణ చేయించగా, పదవి విరమణ తరువాత కూడ వీరు తమ సేవను కొనసాగిస్తూ తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరికి మూడవ ఖలీఫా నుండి నేటి వరకు నా సమయం వరకు డ్యూటి చేయు భాగ్యము లభించింది.

నాసిర్ సయీద్ గారు అనేక విశిష్టతలను కల్గి ఉండేవారు. ఎంతో న్యాయబద్దతతో, బాధ్యతతో తమ డ్యూటిని నిర్వహించేవారు. ఖిలాఫతే అహ్మదియ్యతో వారికి చాలా స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు ఉండేవి. వారి కుటుంబములో వారి భార్య కుల్సుమ్ భేగం గారు, వారి ఒక కుమారుడు ఖాలిద్ సయీద్ గారు, ఖాలిద్ గారి పిల్లలు ఉన్నారు. ఖాలిద్ సయీద్ గారు కూడ స్వచ్ఛందముగా అంతరంగిక రక్షణలో డ్యూటి చేస్తుంటారు. అల్లాహ్ తాలా వీరిని కూడ వీరి తండ్రి నాసిర్ సయీద్ గారి వలే విధేయుడిగా చేయుగాకా!, వీరి తండ్రి గారి అడుగుజాడలలో నడుచు భాగ్యమును కల్పించుగాకా! నాసిర్ సయీద్ గారి భార్యకు సహనంను, మనశ్శాంతిని కల్పించుగాకా!. నాసిర్ సయీద్ గారి బంధువు, వరుసకు మామగారి కొడుకు అయినా మహ్మూద్ గారు ప్రస్తుతం రబ్వాలో ఉంటున్నారు. గతంలో వీరు సైన్యంలో పనిచేసేవారు. మహ్మూద్ గారు, నాసిర్ సయీద్ గారు ఇంచు మించు ఒకే వయస్సుకు చెందినవారు. వారిట్లు తెలిపారు: నాసిర్ సయీద్ గారి తల్లిదండ్రులు వారిని కూడ సైన్యంలో భర్తీ కమ్మని, ఉద్యోగం చేయమని ప్రోత్సహించారు. కాని నాసిర్ సయీద్ గారే ఒకవేళ ఉద్యోగం చేయవలసి వచ్చినచో జమాఅత్‌లోనే ఏదో ఒక ఉద్యోగం చేస్తాను. లేకపోతే మనకు ఉన్నటువంటి కొద్ది భూమిలోనే వ్యవసాయం చేసుకుంటాను అని సమాధానమిచ్చారు. ఆ తరువాత నేను ముందుగా తెల్పినట్లుగా వీరు జమాఅత్‌లో పని చేయుటకు వచ్చారు. వారి బంధువు మిత్రులు వారిని గూర్చి ఈ విధముగా వ్రాస్తున్నారు. వీరు తమ బంధువు మిత్రులందరితో ఎంతో ప్రేమాగా, ఆధారాభిమానాలతో వ్యహరించేవారు. అనేక మంది బంధువు మిత్రులకు ఎవరికి తెలియకుండా వీరు సహాయం చేసేవారు.

రబ్వాలో అంతరంగిక రక్షణలో పని చేయుచున్న షుకూర్ గారు ఇలా తెల్పుచున్నారు. 1990 నుండి 98 వరకు లండన్‌లో నాసిర్ సయీద్‌గారితో కలసి పని చేయు అదృష్టం నాకు లభించినది. ఆ సమయంలో నేను వారిని ఖిలాఫత్ పట్ల విధేయత గలవారిగా, వినమ్రతతో ఆదేశాలు పాటించు వారిగానే చూశాను. డ్యూటి విషయంలో ఎల్లప్పుడు న్యాయబద్ధముగానే వ్యవహరించేవారు. తమ డ్యూటి కొరకు ఎల్లప్పుడు సమయానికి ముందే వచ్చేవారు. ఏదేని సందేశం ఇచ్చినప్పుడు దానిని గోప్యముగా దాచవలసి ఉన్నచో వారు దానిని గోప్యముగానే దాచేవారు. తమ తోటి వారిని కూడ అంతే గోప్యతను పాటించాలని సూచించేవారు. తోటి వారికి కూడ ఆ విషయాన్ని గూర్చి ఎట్టి పరిస్థితులో తెలిపేవారు కాదు. అంతరంగిక రక్షణకు ఇంచార్జ్‌గా మేజర్ మహ్మూద్ గారు బాధ్యతలు వహిస్తున్నారు. వారు ఈ విధముగా వ్రాసారు: నాసిర్ సయీద్ గారు ఎంతో వినమ్రత గల సేవకులు. వారి లక్ష్యము కేవలం ఖిలాఫతే అహ్మదియ్య రక్షణ మాత్రమే. ప్రాపంచిక సుఖాల నుండి వీరు దూరముగా ఉండేవారు. ధార్మిక సేవయే వీరి మొదటి కర్తవ్యము. సేవ చేయాలనే ఆలోచన కాకుండా మరే ఆలోచన వీరికి ఉండేది కాదు. ఖిలాఫత్ సేవలోనే ప్రాణాలు వీడాలని ఆశించేవారు. ఆ ఆకాంక్షను వారు నిజం చేసి చూపారు. ఆతిథ్య మర్యాధలలో కూడ వీరు ముందుండేవారు. తనకు తానే ఒక ఉదాహరణగా నిలిచారు. పెద్దలను, పిల్లలను అందరిని గౌరవించేవారు. తమ పై అధికారులను అధికముగా గౌరవించేవారు. ఏనాడు కూడ పెదాల రూపంలో గాని, పదాల రూపంలో గాని ఎలాంటి అసహనాన్ని వ్యక్త పర్చలేదు. ఏ ఆదేశాన్ని అయినా ఆచరించడమే తమ విధిగా ఎల్లప్పుడు భావించేవారు. మరల మేనేజర్ గారు ఈ విధముగా వ్రాసారు: జీవిత సమర్పితుల కొరకు వారొక అసాధారణ ఉదాహరణ. వాస్తవానికి కూడ వారు నిస్వార్థముగా తమ జీవితమంతయు సేవ చేస్తూనే గడిపారు.

జర్మనికి చెందిన ఒక జామిఆ విద్యార్థి హారున్ గారు వారిని గూర్చి ఈ విధముగా వ్రాసారు: ఏ ఇరుపక్షాల వారిలోనైన ఏ విధమైన కోపతాపాలు, అసహనాలు ఉన్నచో వీరు వాటిని దూరం చేసి వారి మధ్య సంధి కుదుర్చడంలో చాలా ప్రధాన పాత్రను పోషించేవారు. ఈ విషయంలో వారికి చాలా అనుభవం గలదు. ఒకసారి నేను వారితో మీరు సెలవులకు ఎక్కడికైన వెళ్ళుతారా? అని ప్రశ్నించగా, వర్తమాన ఖలీఫాగారికి సేవ చేసుకోవడం, వారికి అందుబాటులో ఉండడం, వారి వద్ద డ్యూటి చేయడమే ఒక జీవిత సమర్పితునికి సెలవులు, అంతకు మించి మరేలాంటి కోరికలు ఉండకూడదు అని సమాధానమిచ్చారు. అనేక మంది వారి గుణగణాలను గూర్చి, వారి ఆతిథ్యంను గూర్చి, వారి ప్రేమాభిమానాలను గూర్చి, వారి మనోజ్ఞతను గూర్చి వ్రాసారు. వారు జమాఅత్‌లో ఒక గొప్ప పదవిదారుడు గాకుండా ఒక సాధారణ సేవకుడైనను అందరి మన్ననలను పొందారు. ఎవరిని కలిసిన కూడ వారి సంతృప్తిని పొందేవారు.

జర్మనీకి చెందిన నసీర్ బాజ్వాగారు ఇలా వ్రాసారు: వారు ఎన్నో ఉత్తమ గుణగణాలకు, మంచి అలవాట్లకు యజమాని. అందరి కొరకు మంచినే కోరుకునేవారు. అన్ని వేళల అందరికి సేవలందించుటకు అందుబాటులో ఉండేవారు. ఇతరులకు సహాయం చేసి సంతృప్తి

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

చేందేవారు. ఆ సేవతో మనస్సు తృప్తిని పొందేవారు. అమెరికాకు చెందిన సయ్యద్ ఓవైస్ అనే విద్యార్థి ఈ విధముగా వ్రాసారు:. అన్ని దేశాల ప్రజల నుండి వారిని గూర్చి ఉత్తరాలు వస్తున్నాయి. వాటన్నింటిని ఇక్కడ చదివి వినిపించడం సాధ్యం కాదు. వారు ఇలా వ్రాసారు. అమెరికా పర్యటనకు ఎప్పుడు వచ్చినను ఎంతో సంతోషంతో మమ్ములను కలిసేవారు. ఏనాడు కూడ వారు అలసిపోయిన చిహ్నాలు వారి ముఖములో మాకు కనిపించలేదు. యువకులతో కూడ ఎంతో మర్యాధగా కలిసేవారు. ఎంతో ప్రేమగా నచ్చజెప్పేవారు. వారి మనోధైర్యాన్ని పెంచుటకు ప్రయత్నించే వారు. వారిలో ఎన్నో విశిష్టతలు గలవు.

ఫిరోజ్ ఆలం గారు ఈ విధముగా వ్రాసారు: వారి అనేక విశిష్టతలను వ్రాస్తూ, వారి వినయం, విధేయత, ఆతిథ్యం వంటి ప్రత్యేకతలను పేర్కొన్నారు. మరల వారి ప్రార్థనలను గూర్చి తెలియజేస్తూ ఇలా వ్రాసారు. వారు ఒంటరిగా ఇక్కడ ఉన్నప్పుడు ప్రత్యేకించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్అబేహ్ గారు అనారోగ్యముతో ఉన్న సమయంలో వీరు మస్జిద్‌లో రాత్రి వేళ తహజ్జుద్ నమాజ్‌లో ఎంతో బాధతో దుఆలు చేసేవారు.

మరల జర్మనీకి చెందిన జీవిత సమర్పితులు, మాజి ఖుద్దాముల్ అహ్మదియ్య నాయకులు హస్నాత్ గారు ఈ విధముగా పేర్కొన్నారు: వారు ఎంతో స్వచ్ఛతతో డ్యూటి చేసే విధానంను, ఖిలాఫత్ పట్ల వారికి ఉన్నటు వంటి విధేయతను చూసి ఈర్ష కలిగేది. ఒకవైపు ఎంతో సాధారణత, మరోవైపు ఒక అద్భుత విజ్ఞానం వారిలో కనిపించేవి. మరల వారిట్లు వ్రాసారు: ఒక ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్‌గా వారి నుండి డ్యూటి విషయంలో అనేక అంశాలను నేర్చుకొను అవకాశం లభించింది. వారు ఏనాడు కూడ వారి వయస్సు వారి ఆరోగ్యం పైబడిందనే ఆలోచనయే రానివ్వలేదు. డ్యూటిలో ఇతరుల వలే వారు కూడ యువకుల వలే కనిపించేవారు. మరల ఈ హస్నాత్ సదర్ గారే ఈ విధముగా వ్రాసారు: వయస్సులో పెద్దవారని భావించి వారికి ఏవైన ప్రత్యేక ఏర్పాట్లు చేసినచో వారు ఏ మాత్రం భరించేవారు కాదు. పైగా ఇతర యువకులు ఏ విధముగా డ్యూటిలు నిర్వహిస్తున్నారో, ఇతర సెక్యూరిటి వారు ఏ విధముగా విధులు నిర్వహిస్తున్నారో నేను కూడ వారి వలే విధులు నిర్వహిస్తున్నాను కదా అని సమాధానమిచ్చేవారు. తమ కన్న చిన్నవారితో కూడ చాలా మర్యాధగా మాట్లాడేవారు. వారి వ్యవహారమును చూసి మాకే సిగ్గు వేసేది అని కూడ వారు వ్రాసారు. మా వద్ద డ్యూటి చేయు యువకులను చాలా ప్రోత్సహించేవారు. వారు ఒక మంచి విషయాన్ని వ్రాసారు: ప్రజలు సలహాలు ఇస్తూ, క్యాంపులను నిర్వహిస్తూ ఇతరులకు శిక్షణ నిస్తుంటారు. కాని వీరు తమ డ్యూటిని నిర్వహిస్తూ, చురుకుగా ఉంటూ, స్వచ్ఛతతో, దుఆలతో శిక్షణ నిచ్చేవారు. వాస్తవానికి వారు ఇచ్చే శిక్షణ, నిస్వార్థ సేవా దృక్పథంతో, చురుకు దనంతో, స్వచ్ఛతతో, దుఆలతో కూడినటు వంటి శిక్షణ. వారిని ఎప్పుడు కలిసిన, వారు పదే పదే నా అంతిమ ఫలితము ఉత్తమమవడం కొరకు దుఆలు చేయమని కోరేవారు.

రష్యన్ డెస్క్‌కు చెందిన ఖాలిద్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసారు: వారు ఇతరులు పేర్కొన్న విశిష్టతలను పేర్కొంటూనే ఇలా వ్రాసారు. వారు ఇతరులకు తెలియకుండా ఆపదలో ఉన్నవారిని ఎల్లప్పుడు ఆదుకునేవారు. అంతేగాకా ఆర్థికంగా మేరుగుగా ఉన్న జమాఅత్ సభ్యులను కూడ ఆపదలోఉన్న వారిని ఆదుకొనుటకు ప్రయత్నించగలరని పదే పదే ప్రోత్సహించేవారు.

మరల వారిలో అతిథులను గౌరవించు ఒక ప్రత్యేక గుణం కూడ గలదు. జల్సా రోజులలో వారిలో ఉన్నటు వంటి ఈ ప్రత్యేకత ఎంతో ఉన్నత స్థాయికి చేరుకునేది. జల్సాలో పాల్గొనే అతిథుందరిని మనస్పూర్తిగా గౌరవించేవారు. అనేక మంది అతిథులకు ప్రత్యేకించి కేంద్రం నుండి మరియు ఇతర దేశాల నుండి వచ్చిన వారిని ఉదయం సాయంత్రం తమ ఇంటికి ఆహ్వానించేవారు. నిర్మొహమాటముగా వారిని సమావేశపర్చి వారికి రుచికరమైన వంటకాలు వడ్డించేవారు. ఆ తరువాత ప్రతి అతిథుడికి మస్జిద్‌లో పర్చినటు వంటి ఒక్కొక్క జాయే నమాజ్‌ను బహుమానంగా ఇచ్చేవారు.

మరల జర్మనీకి చెందిన అత్‌హర్ జుబైర్ గారు ఈ విధముగా వ్రాసారు: ఖిలాఫత్‌తో వారికి ఒక ప్రత్యేక అనుబంధము ఉండేది. ఎంతో స్వచ్ఛమైన వారు. ఎంతో మధురముగా నిర్మలముగా సంభాషించేవారు. ఒకవేళ తన డ్యూటి వ్యవధి తరువాత, ఇతర వ్యవధి గల సేవకుడు ఆలస్యముగా వచ్చినచో, ఆలస్యముగా వచ్చినందుకు మందలించకుండా ఖలీఫా గారి వద్ద ఎక్కువ సమయం డ్యూటి చేయు అవకాశం లభించిందని దేవునికి కృతజ్ఞతలు తెలుపేవారు. నేను కూడ చాలా సార్లు ఈ విషయాన్ని గమణించాను. ఎల్లప్పుడు డ్యూటి చేయుటకు సిద్ధముగా ఉండేవారు. అనారోగ్యముగా ఉన్నప్పటికి కూడ త్వరగా డ్యూటి ముగించుకోవాలని చూసేవారు కాదు. పైగా వారి చివరి అనారోగ్య స్థితిలో కూడ వారి కుమారుడితో సమయం ఎంతైనది? అని అడిగి, ఓహో ఈ రోజు కూడ డ్యూటి సమయం అయిపోయిందా, ఈ రోజు కూడ నేను డ్యూటికి వెళ్ళలేక పోవుచున్నానా? అని బాధ పడేవారని నేను కూడ విన్నాను. తీవ్ర అనారోగ్యముతో ఉన్నప్పటకి కూడ వారికి డ్యూటి పట్లనే చింతనే ఉండేది.

మరల ఇక్కడి హంజా రషీద్ గారు ఈ విధముగా వ్రాసారు: ఎంతగానో ప్రేమించే, అభిమానించే, ప్రోత్సాహించే వ్యక్తిత్వంగల ఒక మహాత్ములు వీరు. యువకుల కొరకు వారు ఒక ఆదర్శం. ఎంతో కష్టమైనను, ఇష్టంతో, శ్రద్ధతో తమ బాధ్యతలను నిర్వహించేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలను కల్గినవారు. మీరు కూడ అభిమానంతో వర్తమాన ఖలీఫా గారి వద్ద డ్యూటిలు నిర్వహించాలని పదే పదే మమ్ములను ప్రోత్సహించేవారు. ఇతర అన్ని కార్యకలపాలపై ఈ డ్యూటికే ప్రాధాన్యత నివ్వాలని కూడ సూచించేవారు.

ఇండోనేషియాకు చెందిన మురబ్బీ సిల్‌సిలా తాహా నూర్ గారు ఈ విధముగా వ్రాసారు: వారు ఇండోనేషియాలో జరిగిన సంఘటనలను గూర్చి వ్రాసారు. నాసిర్ సయీద్ గారు 2000 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్అబేహ్ గారితో ఇండోనేషియాకు వెళ్ళారు. ఆ కాలం నాటి విషయాన్ని వీరు తెల్పుచున్నారు. ఒకసారి నాసిర్ గారు ఇక్కడి మస్జిద్ వద్దకు వచ్చారు. అక్కడ ఆ కాలంలో బట్టలు ఉతకడానికి సౌకర్యం లేకుండెను. కావున మీ బట్టలు మాకు ఇవ్వండి, మేము వాటిని బయట ఉతికించి తీసుకవస్తాము అని అడుగగా, వారు మరియు వారి తోటి మిత్రులు మేము మా బట్టలను స్వయముగా ఉతుకుంటాము. మేము సేవకులము, ఇతరులు మా బట్టలు ఉతుకు స్థాయికి మేము చేరలేదు అని కూడ వారు సమాధానమిచ్చారు. వారిని ఎంత బ్రతిమలాడినా కూడ వారు తమ బట్టలను ఇవ్వలేదు. వినడానికి ఇది చాలా చిన్న విషయమే. కాని ఒక జీవిత


**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

సమర్పితుడికి ఏ విధముగా తన జీవితంను జీవించాలనే అనేక విషయాలు ఇందులో కనిపిస్తున్నాయి. నవయువకులకు కూడ ఇందులో ఒక గుణపాఠం గలదు.

యు.కేకు చెందిన మాజి ప్రధాన కార్యదర్శి అద్నాన్ జాఫర్ గారు ఈ విధముగా వ్రాసారు: డ్యూటీలు చేయాలని మాలో ప్రత్యేకమైన ఆసక్తిని కల్గించేవారు. వీరు ఒక ప్రత్యేక విషయాన్ని వ్రాసారు. డ్యూటి సమయంలో అన్న పానియాల విషయంను గూర్చి ఇతరులు వ్రాసినట్లే వీరుకూడ వ్రాసారు కాని, వాటితో పాటు మరొక ప్రత్యేక విషయాన్ని కూడ వ్రాసారు . అదేమనగా, నాకు ఖిలాఫత్ పట్ల గౌరవాన్ని వారే నేర్పించారు. ఖిలాఫత్‌తో పటిష్ట అనుబంధము ఏర్పర్చుకొను విధానాన్ని కూడ వారే తెలియజేశారు. వీరు ఎంతో దూరదృష్టి గల వ్యక్తిత్వం గలవారు. ఏ సమస్యలో నైన వారిని సలహా కోరగా మంచి ఫలితమే చేకూరేది. అంతరంగిక రక్షణలో సేవలందింస్తున్న అత్‌హర్ అహ్మద్ గారు కూడ ఈ విధముగా వ్రాసారు: నేను 2011 నుండి 20 వరకు వారితో కలసి డ్యూటి చేశాను. గతంలో వీరు సాధారణ డ్యూటి చేసేవారు. ఆ తరువాత అంతరంగిక రక్షణ డ్యూటిలో చేరారు. నాసిర్ సయీద్ గారిని అత్‌హర్ అహ్మద్ గారు ఈ విధముగా ప్రశ్నించారు. మీరు 48 సంవత్సరాలుగా ముగ్గురు ఖలీఫాల వద్ద సేవచేస్తున్నారు కదా, నేను కూడ మీ వలే సేవ చేయుటకు నాకు కూడ మార్గదర్శనం చేయండి అని కోరగా, వారు ఇలా సమాధానమిచ్చారు. ఇక్కడ నోటిని మూసుకొని కేవలం కన్నులను, చెవులను మాత్రమే తెరిచి ఉంచాలి. ఆపై దుఆలు చేస్తూ ఉండాలి. ఈ ఉపదేశం సాధారణముగా ప్రతి జీవిత సమర్పితుడికి అవసరం. దీనిపై తప్పక నడుచుకోవాలి. అంతేగాకా ప్రతి సేవకుడు, జమాఅత్‌లో పనులు చేయువారి కొరకు , జమాఅత్ యొక్క ప్రతి పదవిదారుడు కూడ ఆచరించుటకు ఈ ఉపదేశం వర్తిస్తుంది. ఇందులో ఎంతో ఘంభీరత గల భావం గలదు. మరల వారిట్లనిరి. వారిని లాలా జి అని పిలుచుకునే వారు. లాలా జితో డ్యూటి చేయడం వలన " ఏ అధికారి నుండి ఏ ఆదేశం వచ్చినను దానిని ఆ విధాముగానే పాటించాలి" అనే విషయాన్ని నేర్చుకున్నాము. ఆ ఆదేశంపై ఆ ఆదేశానికి అనుగుణముగానే ఆచరించేవారు, ఇలాగే చేయాలని ఆచరింపజేసేవారు. అంతేగాని ఆ ఆదేశంలో ఉన్న ఆంతర్యమేమిటి అని ఆలోచించేవారు కాదు. ఇలా కూడ చేయవచ్చును కదా! అలా కూడ చేయవచ్చును కదా! అని అర్థాలు తీసేవారు కాదు. మరల ఇట్లనిరి. వారికి ఏ విధముగా చెప్పడం జరుగుతుందో ఆ విధముగానే, ఆ స్థాయి మేరకే ఆచరించేవారు. మాతో పాటు కూడ అలాగే చేయించేవారు. ఒకవేళ ఫలాన షిఫ్ట్ ఇంచార్జి ఇలా చేయించేవారు కదా! అని వారికి చెప్పినప్పుడు, వారు ఎలా చేయించేవారో నాకు తెలియదు. నాకు మాత్రం ఈ విధముగానే చేయమని ఆదేశం అందింది కావున నేను ఈ విధముగానే చేస్తాను అని సమాధానమిచ్చేవారు. పైగా దుఆలు చేయమని ప్రత్యేముగా గుర్తు చేసేవారు. ప్రాణాలతో ఉన్నంత కాలం అల్లాహ్ తాలా నన్ను నడుస్తూ, తిరుగుతూ ఉండేటట్లుగా చూడాలని, మరణం వచ్చినప్పుడు కూడ తిరుగుతూ, నడుస్తూనే మరణించాలని, ఎవరితో ఎలాంటి సేవలు చేయించుకోకూడదని దుఆ చేయమని కోరేవారు. అల్లాహ్ తాలా కూడ వారి కోరికను అలాగే పూర్తి చేశాడు. అల్లాహ్ తాలా ఈ కీర్తి శేషుడిని కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి శ్రీమతికి కూడ ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించుగాకా!, సహనంను, ఓర్పును అందించుగాకా!, నేను ముందుగా తెల్పినట్లుగా వారి కుమారుడికి మరియు వారి వారసులకు కూడ ఖిలాఫత్ మరియు జమాఅత్‌తో విధేయతతో కూడిన అనుబంధాన్ని పెంచుగాకా!.

నాకు కూడ వారు జమాఅత్ సేవ కొరకు రబ్వా వచ్చిన నాటి నుండి తెలుసు. నిశ్చయముగా వారిని గూర్చి జమాఅత్ సభ్యులు వ్రాసినవన్ని వాస్తవాలే. నిస్వార్థముగా సేవలందించేవారు. సంపూర్ణ విధేయతను ప్రదర్శించేవారు. వారు మృతి చెందిన సమయం ఎంత క్లిష్టముగా ఉన్నదనగా, వారి జనాజలో అధికులు పాల్గొనలేక పోయారు. కొంత కాలంగా వీరు గుండే జబ్బుతో బాధ పడుతున్నారు. ఎంజోప్లాస్టి కూడ చేయడం జరిగింది. కొన్ని రోజుల క్రితమే మరల అనారోగ్యానికి గురైయ్యారు. అందువలన ఆసుపత్రిలో చేర్పించవలసి వచ్చింది. వీరు ఆసుపత్రిలోనే ఉన్నారు. డాక్టర్లే వీరిని ఆసుపత్రిలో చేర్చుకున్నారు. వీరికి తీవ్ర గుండేపోటు వచ్చిందని కూడ డాక్టర్లే తెలిపారు. ఆ తరువాత వైరస్‌కు గురైనారని మరల డాక్టర్లే తెల్పినారు. అంతకు ముందే ఎవరి వలనైన వ్యాపించిందా? లేదా? లేకా ఇప్పుడున్న పరిస్థితులు దృష్ట్యా ఆసుపత్రికి చేరుకున్నాక ఈ వైరస్ వ్యాపించిందా? అనే విషయం అల్లాహ్ తాలాకే తెలుసు. మొత్తానికి వీరు కొన్ని రోజులుగా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. అక్కడి నుండే అల్లాహ్ తాలా సన్నిధికి చేరుకున్నారు. ఇక్కడి ప్రభుత్వ ఆదేశాల మేరకు వారి జనాజను కూడ ఇక్కడికి తీసుకరాలేదు, జనాజలో కూడ సమీప బంధువులు తప్ప మరెవరు కూడ పాల్గొనకూడదు. జనాజ చదువించుటకు కూడ నిబంధనలు గలవు. ఖబరస్తాన్‌లోనే వారి జనాజ చదువించవలసి వచ్చింది. కావున ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వారి పరోక్ష జనాజ నమాజ్‌ను మరొక సందర్భములో నేను చదువిస్తాను. ఇన్షా అల్లాహ్. నేను ముందుగా తెల్పినట్లు అనేక మంది వారి ప్రత్యేకతలను గూర్చి వ్రాసారు. వారు వ్రాసిన ప్రత్యేకతలన్నింటికి వారు అర్హులు. వారిలో ఈ ప్రత్యేకతలన్నియు గలవు. నేను ముందుగా తెల్పినట్లు వారి సేవలను, వారి బాధ్యతలను విధేయతతో పూర్తి చేసేవారు. వీరు ఈ ప్రపంచం నుండి విశ్వసనీయతతో సేవలందించి వెళ్ళిపోయారు. అల్లాహ్ తాలాతో చేసిన ప్రతి వాగ్దానాన్ని వారు నెరవేర్చినారు. ప్రతి ప్రతిజ్ఞను వారు పూర్తి చేశారు. వారి జీవితంలో ఈ విషయమే మనకు కనిపిస్తుంది. అందువలన వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా అమరులలో పరిగణించ బడుదురు. అల్లాహ్ తాలా వీరిని వారిలో చేర్చుగాకా! ఈ వైరస్ వలన మృతి చెందిన అహ్మదీయులందరితో కూడ అల్లాహ్ తాలా కరుణా, దయా గుణంతో వ్యవహరించుగాకా!, ప్రతి ఒక్కరితో అల్లాహ్ తాలా ఉత్తమముగా వ్యవహరించుగాకా!. ఎవరితో ఏం జరుగుతుంది అనే విషయం అల్లాహ్ తాలాకు తెలుసు. ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా కరుణను, దయను పోందువారు కావాలని మనం దుఆలు చేద్దాం.


### హజత్ర్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.
Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

# ఖుర్ఆన్ పాఠములు

**పవిత్ర ఖుర్ఆన్ లోని చివరి మూడు అధ్యాయముల పాఠములు.**

**హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ వలన వెలుగొందిన ఉషోదయంతో ప్రయోజనం పొందండి.**

**ఈ అధ్యాయములలో పేర్కొనబడిన దుఆల ద్వారా మరియు తమ నడవడిక ద్వారా దజ్జాల్ ఎత్తుగడల నుండి తమను తాము రక్షించుకొనుటకు ప్రయత్నించగలరు.**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విశ్లేషణలను ఆధారము చేసుకొని ఎంతో చక్కగా వివరించినటువంటి ఆంశములు.**

**కొన్ని సాంప్రదాయ దుఆలతో పాటు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవ వాణి దుఆల ప్రస్తావన.**

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 04 జూన్ 2019 ( 04 ఎహ్‌సాన్ 1398 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో నేర్పిన ఖుర్ఆన్ పాఠములు.

أَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۔
قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ۔ اَللّٰهُ الصَّمَدُ ۔ لَمْ يَلِدْ وَلَمْ يُوْلَدْ ۔ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ ۔ مِنْ شَرِّ مَا خَلَقَ ۔ وَمِنْ شَرِّ غَاسِقٍ اِذَا وَقَبَ ۔
وَمِنْ شَرِّ النَّفّٰثٰتِ فِى الْعُقَدِ ۔ وَمِنْ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ۔ مَلِكِ النَّاسِ ۔ اِلٰهِ النَّاسِ ۔ مِنْ شَرِّ الْوَسْوَاسِ الْخَنَّاسِ ۔
الَّذِىْ يُوَسْوِسُ فِىْ صُدُوْرِ النَّاسِ ۔ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ۔

ఇఖ్లాస్ అధ్యాయపు అనువాదం ఈ విధముగా గలదు: నీవు ఇట్లనుము. అల్లాహ్, అతడొక్కడే. అల్లాహ్ స్వయంభువు. అతడు ఎవడిని ప్రసవించలేదు. అతడు ప్రసవించబడలేదు. అతనికి ఎన్నడు ఎవ్వడు సమానుడు కాలేదు.

ఫలఖ్ అధ్యాయపు అనువాదం ఈ విధముగా గలదు: నీవిట్లనుము. (వస్తువులను) చింపి (క్రొత్త వస్తువును ) పుట్టించు ప్రభువు శరణమును నేను యాచింతును. అతడు పుట్టించిన దౌష్ట్యముతో. మబ్బుక్రమ్ముకొనునట్లు చేయువాని దౌష్ట్యము నుండి. గ్రంథులలో ఊదువారి దౌష్ట్యము నుండి. ఈర్ష్య పడువాడు ఈర్ష్య పడునప్పటి దౌష్ట్యము నుండి.

నాస్ అధ్యాయపు అనువాదం ఈ విధముగా గలదు: నీవిట్లనుము. నేను మానవుల ప్రభువు శరణమును యాచింతును. మానవుల రాజుది. మానవుల ఆరాధ్యునిది. తరుచుగా అనుమానాలు పుట్టించువాని దౌష్ట్యము నుండి. అతడు అనుమానాలు పుట్టించి వెనుదిరుగును. మానవుల హృదయములలో అనుమానాలు పుట్టించువాడతడు. అతడు జిన్నాతులలో నుండి గాని, (అనగా పెద్దవారిలో నుండి గాని) సాధారణ జనములో నుండి గాని (ఉండవచ్చును).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇఖ్లాస్ అధ్యాయమును వివరిస్తూ ఇక చోట ఈ విధముగా తెల్పినారు: " అందం అనేది స్వాభావికముగా మనస్సును తనవైపు ఆకర్షింపజేసుకుంటుంది. దానిని పరిశీలనగా చూసినచో సహజంగా ప్రేమ కల్గుతుంది." మరల ఇట్లనిరి. " అల్లాహ్ తాలా అందం కూడ దాని ఏకత్వం, దాని వైభవత్వం, దాని మహాత్యం మరియు విశిష్టతగా చెప్పుకోవచ్చును. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుతుంది:

ఖుల్ హువ అల్లాహ్ అహద్– అల్లాహుస్సమద్– లంయలిద్ వలం యూలద్– వలం యకున్‌ల్లహు కుఫువన్ అహద్.

అనగా అల్లాహ్ తాలా అతని ఉనికి రీత్య, విశిష్టతల రీత్య, వైభవ రీత్య ఒక్కడే. అతనికి భాగస్వాములెవ్వరు లేరు. అందరు అతనిని సహాయం కోరువారే. అణువణు కూడ అతని నుండే జీవమును పొందుతుంది. అతడే సమస్తానికి అనుగ్రహ ప్రదాత. పైగా అతడు ఎవరి నుండి అనుగ్రహం పొందడు. " ప్రపంచములో ఉన్నటు వంటి సమస్తానికి అతడే అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడు. ప్రపంచములో ఉన్నటువంటి ప్రతి వస్తువు అతని నుండి అనుగ్రహాన్ని పొందుతుంది. కాని ఇతరుల నుండి అనుగ్రహంను పొందవలసిన అవసరం అతనికి ఏ మాత్రం లేదు. " అతడు ఎవరికి కుమారుడు కాడు. అతడు ఎవరికి తండ్రి కాడు. అతనికి సమపాటి ఉనికే లేనప్పుడు ఇలా ఎలా అవుతుంది?. పవిత్ర ఖుర్ఆన్ పదే పదే దేవుని మహాత్యములను గూర్చి తెల్పుచూ, అతని వైభవాన్ని చూపిస్తూ ఇలాంటి దేవుడు మనస్సులపై ఆధిక్యతను కల్గి ఉంటాడు కాని నిర్జీవంగా, బలహీనతగా, దయారహితుడిగా, శక్తి హీనుడిగా ఉండదు అనే విషయాన్ని తెలియజేస్తోంది. " (ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫీ, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 417)

మరల అల్లాహ్ యొక్క నామమును గూర్చి వివరిస్తూ హుజూర్ (అ) ఈ విధముగా తెల్పినారు: " పవిత్ర ఖుర్ఆన్ పరిభాష దృష్ట్యా అల్లాహ్ అను నామము ఒకరి విశిష్టతలన్ని, అందచందాలన్ని తమ సంపూర్ణ స్థాయికి చేరినవైయుండి, అతని ఉనికిలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండునట్టి వ్యక్తికి వర్తిస్తుంది." అనగా ఎలాంటి లోపం, తప్పిదము అతనిలో ఉండ కూడదు. మరల ఇట్లనిరి. " పవిత్ర ఖుర్ఆన్‌లో విశిష్టతలన్నింటికి అర్హుడిగా కేవలం అల్లాహ్ నామమునే పేర్కొనడం జరిగింది. " అనగా ఈ విశిష్టత లన్ని కేవలం అల్లాహ్ తాలా పేరులోనే లభించును. పవిత్ర ఖుర్ఆన్ అల్లాహ్ తాలా పేరులోనే ఈ విశిష్టతలన్నింటిని సమకూర్చింది. " తద్వారా విశిష్టత లన్నియు అతనిలో లభించినప్పుడే అల్లాహ్ అనే పేరు స్వచ్ఛమైనదిగా గుర్తింపబడుతుందనే విషయం వైపు శ్రద్ధను కనబర్చుతుంది. " (అయ్యామే సులహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 247).

అల్లాహ్ అను నామము విశిష్టతలన్నింటిని తనలో కల్గియున్నదనే విషయాన్ని ఆపై సంపూర్ణ విశిష్టతలన్నింటికి అనువైనదని, అతనిలో ఎలాంటి బలహీనత లేదని ఈ అంశం తెలియజేస్తుంది. అల్లాహ్ అనగా నిత్యమైనవాడు, శాశ్వితమైనవాడు మరియు జీవం గలవాడు, స్థిరత్వం గలవాడు మరియు యజమాని, సృష్టికర్త మరియు జీవరాశులన్నింటికి సంరక్షకుడు. కావున అల్లాహ్ అనే పేరు విశిష్టతలన్నింటికి అర్హుడైన స్వాభావికుడికే వర్తిస్తుంది. దేవుని వ్యక్తిగత నామమే అల్లాహ్. ఈ పేరును మరే ధర్మము కూడ పరిచయం చేయలేదు. కేవలం ఇస్లాం ధర్మములోనే ఈ పేరు మనకు వినిపిస్తుంది. పైగా అల్లాహ్ అను నామము కేవలం పవిత్ర ఖుర్ఆన్‌లోనే లభిస్తుంది. మరే ఇతర ధర్మ శాస్త్రలలో ఈ పేరు మనకు ఎక్కడ కూడ కనిపించదు. ఎక్కడ లభించదు. తన ఉనికిలో ఒక్కడే అయిన దేవుడు ఇతడొక్కడే. మరెవరు కూడ అతనికి భాగస్వాములు లేరు.

ఖుల్ హువ అల్లాహ్ అహద్ అని పలికిస్తూ అల్లాహ్ తాలా విశ్వాసులతో స్వచ్ఛమైన ఏకేశ్వరత్వమును ప్రకటింపజేశాడు. దేవుడు అనేవాడే లేడని, ప్రపంచం దానంతట అదే వెలుగులోకి వచ్చిందని, ఈ ప్రపంచానికి అసలు దేవుడు అనే వాడే లేడని నాస్తికులు భావిస్తుంటారు. వీటితో పాటు వారు మనం మన ఇష్టానుసారముగా, మనకు నచ్చినట్లుగా ప్రపంచాన్ని మార్చుకోవచ్చునని భావిస్తారు. కావున నాస్తికులతో మీరు అసత్యులని, దేవుడు అనేవాడు ఒకడు ఉన్నాడని, అతడు లోపాలన్నింటికి అతీతుడని, అతడు విశిష్టతలన్నింటికి అర్హుడని, అతని విశిష్టతలు అన్ని వేళల బహిర్గతమవుతాయని వారికి స్పష్టముగా తెలియజేయండని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీ జీవన సామాగ్రియంతయు నా దయానుగ్రహమే. మీరు నా అవసరాన్ని కల్గియునవారు. సూర్యుడు, వెలుతురు, గాలి, వాతవరణం, నీరు, భూమి ఇవన్నియు మీరు సృష్టించుకున్నారా?. ఇవన్నియు దేవుని సృష్టియే. ఒకవేళ సంరక్షణ పరమైన విశిష్టతను చూసినచో, ఆ లక్షణమునే తీసుకున్నచో మీరందరు నా సంరక్షణ లేకుండా ఒక్క క్షణం కూడ ప్రాణాలతో ఉండలేరు అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. దేవుని కరుణా లక్షణము కూడ గలదు. ఈ కరుణా ప్రపూర్ణత వలనే మానవుడు విద్రోహ చర్యలకు పాల్పడిన కూడ అతనికి అల్లాహ్ తాలా జీవన సామాగ్రిని అందిస్తున్నాడు. ఆపై జనజీవనం స్థిరముగా ఉండడం కొరకు అతడు కొన్ని కోట్ల సంవత్సరాలకు పూర్వమే జనజీవనపు సామాగ్రిని సృష్టించినాడు. ఇప్పుడు నీరునే చూడండి. ఒకవేళ భూమిపై నీరు అంతమైనచో జీవనమే ముగిస్తుంది. వీరు నీటిని తీసుకరాగలరా?. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

ఖుల్ అరయితుం ఇన్ అస్‌బహా మ ఆఉకుం ఘౌరన్ ఫమన్ యాతీకుం బిమాఇన్ మ ఈన్ (అల్ ముల్క్: 31)

నీవిట్లనుము. ఒకవేళ మీరు వాడుకుంటున్న నీరు పాతాళంలోకి వెళ్ళినచో మీ కొరకు ఎరులుగా పారే నీటిని అల్లాహ్ కాకుండా మరెవరు తీసుకవచ్చెదరు? నాకు చెప్పండి. ఇక్కడ ఆధ్యాత్మిక నీటిని కూడ భావించడం జరుగుతుంది. బాహ్యా నీటిని కూడ భావించడం జరుగుతుంది. ఒకవేళ ఆధ్యాత్మిక పరంగా మనం చూసుకున్నచో అల్లాహ్ తాలాను మరిచిపోయి నందున వారి ఆధ్యాత్మిక నీరు ఎండిపోయింది. బహ్యామైన నీటిని పరిగణలోకి తీసుకున్నచో ఆ నీరు కూడ ఎండిపోవచ్చును. ఇది కేవలం నా కరుణా ప్రపూర్ణత, దయాగుణం. వీటి వలనే ఇవి మీకు లభిస్తున్నాయి.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

మీరు విద్రోహపూర్వకముగా వ్యవహరించినను, మీరు అన్యారాధన చేస్తునప్పటికి, నా ఉనికిపై, నా స్వాభావంపై మీకు నమ్మకం లేకున్నను మీకు లభిస్తున్నాయి. వర్షం లేకున్నచో ఆర్తనాధాలు వినిపిస్తాయి. కాని విశ్వాసులు మాత్రం, దేవుని శక్తి సామార్థ్యములను చూసినవారు, రెండు పదుల సంఖ్యలో ఇలాంటి సంఘటణలు గలవు. అనేక సార్లు నేను ఈ విషయాన్ని ప్రస్తావించాను. వర్షం లేకున్నచో కరువు కాటకాలు ఏర్పడుతాయి. అప్పుడు వర్షం కావలసి ఉంటుంది. మన మిష్నరీ గారు కూడ ఈ విషయాన్ని వ్రాసారు. నేను దుఆ చేశాను. ప్రజలను ఏకం చేసి, నమాజే ఇస్తస్ఖా చదువించమని వారికి తెలుపడం జరిగింది. ఫలితముగా అల్లాహ్ తాలా వర్షం కురిపించడం జరిగింది. ఈ దృశ్యాలను అక్కడి ప్రజలు స్వయముగా తమ కన్నులతో వీక్షించారు. ఈ దృశ్యం అక్కడి ప్రజల విశ్వాసాన్ని మిక్కిలి పటిష్టం చేసింది. అల్లాహ్ తాలా ఉనికిపై, అతని స్వభావంపై నమ్మకాన్ని పెంచింది. అల్లాహ్ తాలా మరల ఇలా తెల్పినాడు. అతడు స్వయంభువు. అనగా అతడు తన ఉనికిలో స్థిరత్వంను కల్గియున్నాడు. అతనికి ఏ వస్తువు యొక్క అవసరం లేదు. ఒకవేళ ఏదేని అవసరం ఉన్నచో, కావలసి యున్నచో అది కేవలం మానవకోటికే. మరొక చోట అల్లాహ్ తలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు.

قُلْ مَنْ رَّبُّ السَّمٰوٰتِ وَ الْاَرْضِ قُلِ اللّٰهُ قُلْ اَفَاتَّخَذْتُمْ مِّنْ دُوْنِهٖۤ اَوْلِيَآءَ لَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ نَفْعًا وَّ لَا ضَرًّا قُلْ هَلْ يَسْتَوِى الْاَعْمٰى وَ الْبَصِيْرُ اَمْ هَلْ تَسْتَوِى الظُّلُمٰتُ وَ النُّوْرُ اَمْ جَعَلُوْا لِلّٰهِ شُرَكَآءَ خَلَقُوْا كَخَلْقِهٖ فَتَشَابَهَ الْخَلْقُ عَلَيْهِمْ قُلِ اللّٰهُ خَالِقُ كُلِّ شَيْءٍ وَّ هُوَ الْوَاحِدُ الْقَهَّارُ (الرعد:17)

అనగా: భూమ్యాకాశముల ప్రభువు ఎవడు? అని నీవు అడుగుము. అందుకు వారు ఏమని సమాధానము ఇవ్వగలరు. అందుకే నీవే “ అల్లాహ్ మాత్రమే” . అని (సమాధానముగా) అనుము. ఇదియును కూడ అడుగుము. “ అతనిని కాదని మీరు చేసుకొనిన మిత్రులు తమకే లాభము గాని, నష్టము గాని చేసుకొను శక్తి లేనివారు. మరల నీవు వారిని గ్రుడ్డివాడు, చూడ గలిగిన వాడు సమానులగుదురా? లేదా మబ్బులు, వెలుగు ఒకే విధముగా నుండగలవా? అని అడుగుము. లేదా అల్లాహ్ సృష్టించు నటుల సృష్టించు వారిని వారు అతనికి భాగస్వాములుగా చేసుకొనిరా. అల్లాహ్ తాలా వస్తువులన్నింటిని సృష్టించాడు. అతనికి భాగాస్వాములను చేసుకున్నవారు కూడ ఏ వస్తువులనైన సృష్టించారా? ఫలితముగా వారు సృష్టించినది వారికి అనుమానస్పదమయ్యేనా? ”. అల్లాహ్ తాలా సృష్టించినవాటిని, అన్యారాధులు సృష్టించిన వాటిని గుర్తించుటలో అనుమానస్పదము ఏమైన ఉన్నదా?. లేదా వీరు తాము కూడ సృష్టించామని భావిస్తున్నారా?. అలా అయినచో వారి సృష్టించిన వాటిని మరియు అల్లాహ్ సృష్టించిన వాటిని గుర్తించుటలో మీకు ఏమైన సమస్య ఎదురవుచున్నదా?. ఇతరులు సృష్టించినందున వారు అల్లాహ్ సృష్టించిన వాటిని గుర్తుపట్టలేక పోవుచున్నారా?. అందుకే మేము అల్లాహ్‌ను విశ్వసించడం లేదని తెల్పుచున్నారా?. అలా అయినచో నీవు వారితో ఇట్లనుము. “ ప్రతి దానిని సృష్టించువాడు అల్లాహ్. అతడు సంపూర్ణ అధికారము గల వాడు, అద్వితీయుడు. ”

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ الَّيْلَ سَرْمَدًا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِضِيَآءٍ اَفَلَا تَسْمَعُوْنَ (القصص:72)

అనగా : నీవు ఇట్లనుము. “ అల్లాహ్ మీ కొరకు రాత్రిని పునరుత్థానము నాటి వరకు పొడగించినచో, అల్లాహ్ తప్ప రాత్రిని మీ వద్దకు తేగల ఆరాధ్య దైవమెవడో నాకు తెలుపుడు?. దానిలో మీరు విశ్రాంతి పొందెదరు మరి మీరు చూడరా?. ”

(తరువాయి సంచికలో చదువుము).

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపావాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమణించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొవ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఆలా మిన్ సౌమి రమజాన్."** లేదా **" నవఅయితు బి సౌమిన్ ఘదన్ "** అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్ధతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్ధతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం ఆని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్‌ఖిక అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోనవేఉపవానమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవానం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్థలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంధ పరిమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్ఛవ్యాధి గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణవే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 14 MAY 2020 Issue No. 20.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

1, ప్రతి వారం ఒక నఫిలి ఉపవాస వ్రతాన్ని పాటించిలి. దీని కొరకు స్థానికముగా వారములో ఏదైన ఒక రోజును గ్రామస్థులు లేదా పట్టణస్థులు నిర్ణయించుకోవాలి.

**2, ప్రతి రోజు రెండు రకాతుల నఫిలి నమాజ్‌ను సలుపవలెయును. ఈ నఫిలి నమాజ్‌ను నమాజే జొహర్ తరువాత, లేదా నమాజే ఇషా తరువాత నుండి నమాజ్ ఫజర్ వరకు ఈ నమాజ్‌ను సలుపవచ్చును.**

3, **బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దిన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిం, ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్జింతుము. మమ్ము సత్పధమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పధమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

4, **రబ్బనా అఫ్‌రిఫ్ అలైనా సబ్‌రన్ వ సబ్బిత్ అక్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ధ రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము. **(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**5, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**6, అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**7, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**8, సుబ్‌హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**9, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**10, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని, వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**11, రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**12, యా రబ్బి ఫస్‌మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జుజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

**ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్ధేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz